క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ



చికిత్స పొందుతున్న వారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల మండల బీఆర్‌ఎస్ సమ్మేళనంతరం తిరిగి వెళ్తున్న కార్యకర్తల ఆటో బోల్తా పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని గురువారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: చాంద్‌ఖాన్‌పల్లిలో సీసీ రోడ్డు పనులను గురువారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వార్డు కౌన్సిలర్ పుటాల కవిత విఠల్ తదితరులు పనులను పరిశీలించారు. ఖేడ్ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో అయ్యప్ప టెంట్‌హౌస్ చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ ప్రారంభించారు. వైస్ చైర్మన్ పరశురాం, జెడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, కౌన్సిలర్ పుటాల కవిత విఠల్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జిన్నారం(పటాన్‌చెరు): బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కానుకుంటలో ఎన్‌ఎస్‌ఎస్‌లో భాగంగా గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు వెంకటేశ్వర్లు, ప్రసన్నలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంజుల, ఉపసర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, వార్డు సభ్యులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

నారాయణఖేడ్: కొత్తపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మండల కురుమ సంఘం అధ్యక్షుడు భూమేష్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుమార్‌తోపాటు నాయకులు మల్లేష్, సాయిలు, కె.మల్లేష్, దుర్గయ్య, పోచయ్య, శ్రీనివాస్ బీఆర్‌ఎస్‌లో చేరారు. క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కురుమ సంఘం ఖేడ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మల్గొండ, ప్రధాన కార్యదర్శి నవనాథ్, గాళెప్ప తదితరులు పాల్గొన్నారు. క్రిష్టాపూర్‌కు చెందిన మౌనికకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు.

ఘనంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

హత్నూర(సంగారెడ్డి): ఎమ్మెల్యే మదన్ రెడ్డి జన్మదిన వేడుకలను హత్నూర మండలంలోని బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా నిర్వహించారు. హత్నూరలో సర్పంచ్ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ఎంపీపీ నర్సింలు, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆశయ్య వార్డు సభ్యులు ఆసిఫ్, పాల్గొన్నారు. ఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు అజ్మత్ అలీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం, నాయకుడు లక్ష్మణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

2న ఆత్మీయ సమ్మేళనం

జహీరాబాద్ టౌన్: ఏప్రిల్ 2న హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ బసవదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా మహా ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమానికి కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడులోని వీరశైవ లింగాయత్‌లు, లింగబలజలు, లింగాయత్‌లు హాజరవుతున్నారని చెప్పారు.

తండాకు తాగు నీరు బంద్



మిషన్ భగీరథ పైపును కోసివేసిన దృశ్యం

అల్లాదుర్గం(మెదక్): వ్యవసాయ చేనులోకి లీకేజీ నీరు వస్తున్నాయని ఆగ్రహంతో మిషన్ భగీరథ పైపునే కోసేశారు. దీంతో రెండు రోజులుగా గిరిజన తండాకు తాగు నీరు బంద్ అయింది. ఈసంఘటన మండలంలోని గొల్లకుంట తండాలో చోటు చేసుకుంది. మిషన్ భగీరథ పైపులైన్ తన భూమి నుంచి వేయడం, లీకేజీతో నీరు చేనులో నిండుతుందని నడిమి తండాకు చెందిన వ్యక్తి తాగు నీటి పైపును కోసివేసినట్టు గిరిజనులు పేర్కొన్నారు. రెండు రోజులుగా తాగు నీరు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్, కార్యదర్శి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అధికారులు చర్యలు చేపట్టి తాగు నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



హత్నూరా: కల్యాణంలో సునీత లక్ష్మారెడ్డి



సదాశివపేట: వీరాంజనేయ స్వామి మందిరంలో సీతా రాముల కల్యాణం



జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో స్వామివారి కల్యాణ దృశ్యం



కంగ్టి(నారాయణఖేడ్): దామరగిద్దాలో ప్రత్యేక పూజలు



నారాయణఖేడ్: కల్యాణంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జయశ్రీరెడ్డి దంపతులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పటాన్‌చెరు/పటాన్‌చెరు టౌన్: శ్రీరామనవమి పురస్కరించుకొని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామి వార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు. మధ్యాహ్నం 12 గంటలకు కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, నందీశ్వర్ గౌడ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్ సపాన్ దేవ్, ఆలయ కమిటీ చైర్మన్ మనోహర్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో

అమీన్‌పూర్‌లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు.

పటాన్‌చెరు టౌన్: శ్రీ రామలింగేశ్వరుడి దేవస్థానంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలో పాల్గొన్ని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మహేశ్, నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): శ్రీనివాస్‌నగర్ కాలనీ కార్పొరేటర్ పుష్పనగేష్, బండ్లగూడలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. భారతినగర్‌లో కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, రామచంద్రాపురం పట్టణం సాయినగర్‌కాలనీలో సాయిబాబా దేవాలయాల కమిటీ చైర్మన్ డాక్టర్ సి.అంజిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్‌లో కౌన్సిలర్ మయూరి రాజుగౌడ్ శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నారాయణఖేడ్: ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జయశ్రీరెడ్డి దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి, అనుపమరెడ్డి దంపతులు దైవదర్శనం చేసుకున్నారు. మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, జెడ్పీ మాజీ ప్రణాళికా సంఘం సభ్యులు నగేష్ షెట్కార్, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): డాకూర్‌లో జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, పబ్బతిలో మున్సిపల్ కౌన్సిలర్ ఎ.చిట్టిబాబు, నాయకుడు రఘు దంపతులు, పురం లక్ష్మణ్, రుద్రారం మాణయ్య, రాచకొండ కిరణ్, శ్రీనివాస్‌ల దంపతులు వేద పండితులు లక్ష్మణ్ చారి, కృష్ణ మూర్తి పాల్గొన్నారు. అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా, ఆయన తనయురాలు త్రిష దామోదర్‌లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మాజీ ఎఎంసీ చైర్మన్‌లు మల్లిఖార్జున్, డీబీ.నాగభూషణం, జోగినాథ రథోత్సవ కమిటీ ఆర్గనైజర్ పి.శివశేఖర్, ఎంపీపీ బాలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు రంగ సురేశ్, ఎ.చిట్టిబాబు, డి.శివశంకర్, హరికృష్ణాగౌడ్, దుర్గేశ్, మాజీ ఎంపీపీ రామాగౌడ్ తదితరులు పాల్గొన్నారు

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం, గుమ్మడిదలల్లో శ్రీరామనవమి అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ భోజిరెడ్డి, సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ చంద్రారెడ్డి తదితరులు స్వామివారి సన్నిధిలో చేపట్టిన పూజల్లో పాల్గొన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో చైర్ పర్సన్ రోజారాణి, కౌన్సిలర్‌లు చంద్రారెడ్డి, హన్మంత్‌రెడ్డి నాయకులు వరప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు. గుమ్మడిదలలో సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ ప్రవీణ, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్ తదితరులు హాజరయ్యారు. .

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి మండలంలోని పసల్వాది సర్పంచ్ పట్నం నిర్మల మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.

హత్నూర (సంగారెడ్డి): శ్రీరాముడి జీవితం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డిలు అన్నారు. నస్తిపూర్ చందాపూర్, రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు శివశంకరరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కిష్టయ్య పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): శ్రీ సమర్థ సాయి భజన మండలి, శ్రీ అంజిరెడ్డిగారిచే శ్రీరామ జన్మోత్సవం హరికథ కాలక్షేపం జరిగింది. హనుమాన్ నగర్ కాలనీలో శ్రీ వీరాంజనేయ స్వామి మందిరంలో సీతారాముల కల్యాణం జరిగింది.



కొండాపూర్(సంగారెడ్డి): కల్యాణ మహోత్సవంలో మహిళలు



రామచంద్రాపురం(పటాన్‌చెరు): శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



ఝరాసంగం(జహీరాబాద్): కల్యాణంలో మల్లయ్యగిరి పీఠాధిపతి



జహీరాబాద్: హాజరైన భారీ భక్తజనం



జహీరాబాద్: కొత్తూర్(బి)లో సీతారాముల కల్యాణ దృశ్యం



న్యాల్‌కల్(జహీరాబాద్): కాకిజన్‌వాడలో స్వామి వారికి దోలారోహణ దృశ్యం



పటాన్‌చెరు టౌన్: రామలింగేశ్వరుడి దేవస్థానంలో నీలం మధును సన్మానిస్తున్న నిర్వాహకులు



జిన్నారం(పటాన్‌చెరు): అన్నదానం చేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి తదితరులు



జోగిపేట(అందోల్): జోగిపేటలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహా

వెంకటేశ్వర ఆలయానికి విరాళం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): వెంకటాపూర్‌లోని వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి పద్మావతి డెవలపర్స్ ఎండీ సునీల్ కుమార్ జైన్ రూ. 2.51లక్షల విరాళాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ కుమారుడు చింతా సాయినాథ్, పద్మావతి డెవలపర్స్ ఎండీ సునీల్ కుమార్ జైన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ చిల్వేరి వెంకటేశం, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్, చిరు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న సునీల్ కుమార్ జైన్

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో రాములోరి కల్యాణానికి బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి రూ.10వేల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ భోజిరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్ తదితరులు చంద్రారెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం



అల్గోల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వలంటీర్లు

ఝరాసంగం(జహీరాబాద్): ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సూచించారు. గురువారం బర్దిపూర్‌లో వశిష్ట డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి అమర్‌నాథ్, లెక్చరర్లు ఆంజనేయులు, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: అల్గోల్‌లో ఆచార్య డిగ్రీ కళాశాల యూనిట్ 1 ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వలంటీర్లు ర్యాలీ నిర్వహించారు. మూఢనమ్మకాలు, పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరికుమార్, ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం సంగమేశ్వర్‌లు మాట్లాడారు. కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారులు రాంచందర్, నందుగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న చింతా గోపాల్

మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్

సదాశివపేట(సంగారెడ్డి): విద్యార్థి దశనుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్ పేర్కొన్నారు. పట్టణంలో భసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్లో భాష్యం పాఠశాల 12వ వార్షికోత్సవం ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగా చింతా గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొచ్చే విధంగా నడుచుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకని చదువుకోవాలన్నారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పులిమామిడి రాజు, సతాని లలిత, డైరెక్టర్ రవికుమార్ చౌదరి, టస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణరావు, భాష్యం పాఠశాల చైర్మన్ ఆశోక్‌కుమార్, మునిపల్లి జెడ్పీటీసీ మీనాక్షి, మునిపల్లి మండల సర్పంచులు సతీష్‌కుమార్, రాములు, వీరన్న, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అర్చకుడికి సన్మానం



నాగయ్య స్వామిని సన్మానిస్తున్న అర్చకులు, ఆలయ సిబ్బంది

నారాయణఖేడ్: నల్లపోచమ్మ దేవాలయ అర్చకులు నాగయ్య స్వామిని గురువారం ఆలయ సిబ్బంది, స్థానికులు ఘనంగా సన్మానించారు. ఇటీవల ఉగాది పురస్కారాల్లో భాగంగా వైదిక పురోహిత రత్న అవార్డు అందుకున్న నాగయ్యస్వామిని తోటి పూజారులు, స్థానికులు శాలువా కప్పి సన్మానించారు. అవార్డు గ్రహీత నాగయ్య స్వామి మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వచనాలతో అవార్డు దక్కిందని తెలిపారు.

వైకుంఠపుర ఆలయానికి విరాళం

సంగారెడ్డి టౌన్: సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వైకుంఠపుర దేవాలయ అభివృద్ధికి పద్మావతి డెవలపర్స్ ఎండి సునీల్ కుమార్ జైన్ రూ.2.51లక్షల విరాళాన్ని గురువారం ఆలయ పూజారి వరదాచార్యులకు అందజేశారు.

బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

సంగారెడ్డి టౌన్: శ్రీరామనవమి పురస్కరించుకుని గురువారం హిందు వాహిని ఆధ్వర్యంలో సంగారెడ్డి పాత బస్టాండ్ నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కాషాయం జెండా పట్టుకొని జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు.

నేడు దొంతిలో ఆత్మీయ సమ్మేళనం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి దొంతిలోని జీవన్ దివ్య ఫంక్షన్‌హాల్‌లో నేడు (శుక్రవారం) ఉదయం 11 గంటలకు బీఆర్‌ఎస్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు రమణగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి హరీశ్‌రావుతో పాటు జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, హాజరవుతారని చెప్పారు.

శ్రీరామనవమి వేడుకల్లో కలెక్టర్ శరత్

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లిలోని శ్రీరామ మందిరంలో శ్రీరామనవమి వేడుకలు, ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రామలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతరాముల కల్యాణం సాంప్రదాయం పద్ధతిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శరత్ శ్రీరామ మందిరాన్ని సందర్శించి సీతారాములను పూజించారు. ఈ కార్యక్రమంలో బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మాహారాజ్, జెడ్పీటీసీ అరుణ విజయమోహన్‌రెడ్డి, సర్పంచ్ సుగుణమ్మ, సొసైటీ చైర్మన్ కిషన్ పవార్, బీఆర్‌ఎస్ నాయకులు మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, సంజీవ్‌రెడ్డి, వైజ్యనాథ్, సర్పంచ్‌లు ఈశ్వర్‌రెడ్డి, ఉమేష్‌లాల్, గోపాల్, రూప్‌సింగ్, సంజీవ్‌కుమార్, శంకర్‌పవార్, ఎంపీటీసీలు తుకరాం, షకీల్, ఓంకార్‌రెడ్డి, టీబీఎస్ నాయకులు తులసిరాం రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ టౌన్: శ్రీరామ మందిరంలో పూజలు చేస్తున్న కలెక్టర్ శరత్ తదితరులు

చలివేంద్రం ప్రారంభం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్‌ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రధాన చౌరస్తాల వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. చలివేంద్రాలతో వాహనదారులకు, బాటసారులకు దాహార్తిని తీర్చుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్‌లు లచ్చిరాం నాయక్, బాలజీ, శ్రీశైలం యాదవ్, మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఈశ్వరగారి రమణ, నాయకులు శ్రీపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

హత్నూర(సంగారెడ్డి): సీతారాముల దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శ్రీరామనవని పురస్కరించుకొని హత్నూర మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల కల్యాణం అనంతరం గురువారం రాత్రి ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని నవాబుపేట, పన్యాల, మధుర గ్రామ శివారులోని దత్తాత్రేయ క్షేత్రంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు నర్సింలు, బీఆర్‌ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు మల్లేశం, వీరస్వామి గౌడ్, నాయకులు కర్ణాకర్ రెడ్డి, శ్రీధర్ గుప్తా నవీన్ గౌడ్, కిష్టయ్య, అజ్మత్ అలీ పలువురు నాయకులు పాల్గొన్నారు.



హత్నూర(సంగారెడ్డి): పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హనుమాన్ దేవాలయం వద్ద నూతన బోరు

నిజాంపేట(మెదక్): శ్రీరామనవమి పురస్కరించుకొని నిజాంపేటలోని హనుమాన్ దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులతో నూతన బోరు తవ్వకం పనులను ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సిద్దరాములు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆదేశానుసారం హనుమాన్ దేవాలయం వద్ద నూతన బోరు తవ్వకం పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనూష లక్ష్మి నర్సింహులు, ఉప సర్పంచ్ బాబు, వార్డు సభ్యులు మావురం రాజు, ఆముద రాజు, బీఆర్‌ఎస్ నాయకులు వై.వెంకటేశం, చీకోటి వెంకటేశం, జిపి స్వామి, సిద్ధరామిరెడ్డి, సుధాకర్, లక్ష్మణ్, బాబు, రంజిత్ గౌడ్, శేఖర్, శివకుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట హనుమాన్ దేవాలయం వద్ద నూతన బోరు ప్రారంభిస్తున్న నేతలు